



# అగ్నిసర్పం

బద్వేలి రమేష్



కాసేపు నిర్మల గట్టిగా కళ్ళుమూసుకొంది. వెల్లకిలా పడుకొన్న ఆమె వక్షంపై ఒక ప్రముఖ రాజకీయ పత్రిక ఉంది.ఈ మధ్యే దేశంలో మతం పేర్న సంభవించిన విలయ సంఘటనలన్నీ నిష్పాక్షితంగా ఫోటోలతో సహా ప్రకటించిందా పత్రిక. అదంతా క్షుణ్ణంగా చదివిన నిర్మల హృదయం క్షోభతో నిండిపోయింది. ఆమె ఫాలభాగ కేంద్రంలో విషాద దృశ్యాలు రేగాడుతూన్నాయి.

ముందే అనేక సమస్యల్లో నానూ్తన్న ఈ దేశాన్ని మరింతగా నాని కుళ్ళిపొమ్మంటూ మతకలహం పుండును తిరిగి కెలకడం జరుగుతూంది.

నిర్మల కళ్ళు తెరిచింది. తనవి అంత విశాలమైన కళ్ళుకాకపోయినా, మలిగిపోయే దేశ తేజం గురించి మథన పడే విశాల భావం నింపుకున్న నేత్రాలవి. వాటినిండా తడి ఉబికి నిర్మలలోని ఉద్విగ్నతకి ప్రతీకగా నిల్చిపోయింది.

కొంత సమయం తర్వాత, పత్రికను పక్కనే ఉన్న టీపాయ్ మీద పడేస్తూ, మంచంపైనుంచి లేచి కూచుని కన్నీటి చారలను తుడుచుకుంది.

గోడకు తగిలించిన ఒక దేవత కేలండ

ర్‌ను చూసి "బాప్‌రే ఇదేంటి? -" తనలో అనుకొంది.

గదిలో ప్రకాశంగా వెల్గుతూన్న ట్యూబ్ లైట్‌నూ, వేగంగా తిరుగుతూన్న సీలింగ్ ఫాన్‌నూ, నిర్వికారంగా సమయాన్ని చూపుతూన్న గడియారాన్నీ నిస్తేజంగా చూసింది.

నిర్మలకు దప్పికై నీళ్ళ చెంబుకోసం చూసింది. తను నీళ్ళు పెట్టుకోవడం మరిచి పోయినట్లుంది. పక్కనే ఉన్న తండ్రి గదిలోకి దారితీసింది.

* * *

ధ్యాసగా ప్రకాశమూర్తి రాసుకొంటున్నాడు. అతని ముందు ఎన్నో గ్రంథాలు!

గది నాల్గుమూలలా నిలువెత్తు అద్దాల తలుపులున్న చెక్క బీరువాల్లో ఇరికించి పేర్చినట్టుగా ఉన్న పుస్తకాలు. ఇంకా గోడల గూళ్ళల్లో పుస్తకాలు, పత్రికలూ ఉన్నాయి.

రంగుల రామచిలుక కాలెండర్ ఒకటే ఆ గదిలో ఉంది. మరే ఫోటోలూ, కేలండర్లూ లేనేలేవు.

టేబుల్ మీద ప్రస్తుతానికి మూగగా ఉన్న టేప్‌రికార్డర్ దానిపక్కన కేసెట్స్ ఉన్నాయి. టేబుల్ పక్కన సోఫా. యూనివర్శిటీ నుంచి రాగానే ప్రకాశమూర్తి సాయంసమయం గూటికి చేరే పక్షిలా గదిలో దూరుతుంటాడు. ఇక చదవడంలోనో రాయడంలోనో మునిగిపోతూంటాడు. అతను యూనివర్శిటీ లెక్చరర్ అయినా చక్కని ఉపన్యాసిగా పేరుంది. ఏ విషయం మీదైనా నేర్పుగా మాట్లాడేస్తాడు.

మతకలహాలు రేగడంవల్ల, విద్యార్థి సంఘంవారు పట్నంలో శాంతియాత్ర చేయాలని నిశ్చయించుకుని మతాలు ముఖ్యంగా ఏం సెలవిస్తున్నాయోని, శాంతియాత్ర జరిగే ముందుగా రెండు ఉపన్యాసాలు ఇప్పించాలను కున్నారు. వాళ్ళు పిల్చిన ఇద్దరిలో ప్రకాశమూర్తి ఒకడు.

నిర్మల రావడం చూసిన ప్రకాశమూర్తి పలకరించలేదు. తండ్రి నిమగ్నతను భగ్నం చేయడానికిష్టంలేక, నీళ్ళు తాగిపోబోతూన్న నిర్మలను పిల్చి తనకూ దప్పికగా ఉందని ప్రకాశమూర్తి నీళ్ళు అడిగాడు. నీళ్ళిస్తూన్న కూతురి మొగాన్ని పరిశీలనగా చూసి కారణం అడిగాడు. నిర్మల తన మనసులోని క్షోభను బైటపెట్టేసింది.

"పత్రికలో రాసింది చదివి తీవ్రంగా కదిలిపోతే ఎట్లా? ఇంత అతి సున్నితం ఆరోగ్యానికి మంచిది కాదు."

"నాన్నా మామూలు విషయం కాదు కదా ఇది! ఈ దేశం గురించి మీలాంటి

ఒక పక్క హింసను రేపే వాళ్ళున్నా, మరో చెంప అహింసను ప్రేమించే వాళ్ళూ ఉంటారు. మతం పిచ్చితో తలకాయలు పగల కొట్టుకొనే వాళ్ళున్నా మతమౌఢ్యం మంచిది కాదని ఆలోచించే వాళ్ళు ఉంటారు.

వాళ్ళు ఆలోచించరా" తీక్షణంగా అడిగింది నిర్మల.

ప్రకాశమూర్తి సిగరెట్ వెల్గించి పొగ పీల్చి వదిలాడు.

"నీవు చదివినా నేను చదివినా మరింకెవరైనా చదివినా అయ్యో అనుకోవడం మినహా ఏం చేయగలరు. ఒక సమస్య నుంచి ప్రజల్ని దారి తప్పించడానికి మరో పెద్ద సమస్యను సృష్టించే రాజకీయ హస్తాల చేతిలో దేశం ఉన్నప్పుడు, వారిని వక్రమే ధావులు కొమ్ముకాస్తూనప్పుడు ఎవరేం చేయగలరు? బాధపడ్డం దేనికి?"

"ఉన్న సమస్యలు చాలక ఈ మత సమస్య ఏమిటి?" అంది నిర్మల.

"సర్వం రాజకీయం మరి?"

తండ్రి మాటలు నిర్మలకి తృప్తికరంగా లేవు.

"నీవు తిక్కగా ఆలోచిస్తూ బుర్ర పాడు చేసుకోకు. ఒక పక్క హింసను రేపే వాళ్ళున్నా, మరో చెంప అహింసను ప్రేమించే వాళ్ళూ ఉంటారు. మతం పిచ్చితో తలకాయలు పగల కొట్టుకొనే వాళ్ళున్నా మత మౌఢ్యం మంచిది కాదని ఆలోచించే వాళ్ళూ ఉంటారు. అందుకే శాంతియాత్రలు చేస్తున్నారు కదా?"

సిగరెట్ చివరి దమ్ములాగి ఆర్పేశాడు ప్రకాశమూర్తి.

"శాంతి యాత్రలు చేయడం అవసరమే" నమ్మకంగా అంది నిర్మల.

"నాన్నా మీ ఉపన్యాసం ఎంతవరకు రాతలోకి వచ్చింది" కుతూహలంగా అడిగింది నిర్మల.

"ఇంకా మేటర్ పోగు చేస్తున్నాను."

నిర్మల వెళ్ళాక చాల సేపటిదాకా రాసుకొని తర్వాత బెడ్‌రూంలోకి వెళ్ళాడు ప్రకాశమూర్తి.

పద్మాసనం వేసుకొని ధ్యానం చేసుకొంటూన్న సావిత్రి, అప్పుడే కళ్ళు తెరిచింది.

* * *

"శాంతియాత్ర ఎలా జరుగుతుంది? సావిత్రి మామూలుగా అడిగితే కూతురు ఉత్సాహంగా చెప్పడం మొదలు పెట్టింది."

"రేపు ఉదయం తొమ్మిదికి ఊళ్ళో ఉన్న కాలేజీల విద్యార్థులంతా మా కాలేజీకి చేరుతారు. కాసేపు ఉపన్యాసాలు సాగాక మేమంతా మతఛాందసం వదలాలని నినాదాలిస్తూ ఊరంతా తిరిగి కలెక్టర్‌ని కల్సి శాంతికై వినతి పత్రం ఇస్తాం."

'ఇదా శాంతియాత్ర' అనుకుంది సావిత్రి ఆరాత్రి.

తానివ్వబోయే ఉపన్యాస సారాంశాన్ని సావిత్రికి చెప్తున్నాడు ప్రకాశమూర్తి.

మౌనంగా వింటూందామె.

కాసేపయాక, "మీ ధోరణి చూస్తే ఈ మారు ఉపన్యాసం ఇవ్వడంలో ఇబ్బందిగా కన్పిస్తూన్నారు-" మృదువుగా అడిగింది భర్తని.

అతనికి నిజమన్పించింది.

సావిత్రి మొఖంలో ఒక మొలక నవ్వు వెలిగి మాయమైంది.

అదేరాత్రి.

మంచంపై పడుకొన్న నిర్మలకి నిద్రేరాలేదు. శాంతియాత్ర గురించి అనుకుంటూ శాంతికై పలవరించసాగింది. నదుల జీవజలం ఉప్పొంగి నట్టుగా ఆమె వరనరాల్లో శాంతి పలవరింత పొంగడంతో ఉన్మాదినిగా కన్పించసాగింది.

* * *

ఉదయం ఎనిమిదికి స్కూటర్‌లో ప్రకాశమూర్తి వెళ్ళిపోయాడు. సావిత్రి తన నేస్తాలైనా రీటా, అమీనాల్తో కలసి కాలేజీకి బైలుదేరింది. ముగ్గురూ తెల్ల దుస్తుల్లో శాంతి పావురాల మాదిరిగా కంటికి ఇంపు కల్గిస్తున్నారు. నవ్వుతూ తుళ్ళుతూన్న వారిని చూస్తే సృష్టిలో తీయనిది స్నేహమేనోయ్ అని మనసు మాధుర్యమైపోతుంది.

కాలేజీ ప్రాంగణమంతా విద్యార్థుల ఉత్సాహంతో ఉబికి పోతూంది. నిరాడంబర వేదికపై ఇద్దరు ఉపన్యాసకులూ సభాధ్యక్షుడూ ఉన్నారు. సభ ప్రారంభం కాగానే అక్కడ నిశ్శబ్దం పరుచుకొంది.

ప్రకాశమూర్తిలా వచ్చిన స్పీకర్ ముందుగా తను స్పీచ్ ఇవ్వటం మొదలుపెట్టాడు. అతని స్పీచ్‌ను ఒక చెవిన

వింటున్నాడుగాని, ఇంకో చెంపన ప్రకాశమూర్తి ఆలోచనలో పడిపోయాడు. సభా నిర్వాహకులు సభ మొదలు కాకముందే ఉపన్యాసకులకు చిన్న సూచన చేసారు. మతాలు ఏం చెబుతున్నాయో వివాదాలు రేపకుండా బాలన్స్‌గా, టూకీగా చెప్పమనీ-సూచన. దాంతో ప్రకాశమూర్తి తన విపుల ఉపన్యాసానికి తనే కత్తెర పని చేసుకోసాగాడు. లోలోపల ఉత్సాహం కరిగిపోతూన్నట్టుగా ఉంది. అయినా ముఖ్యమైన పాయింట్స్‌ను నోట్ చేసుకొంటున్నాడు. ఉపన్యాసం ఈసారి ఇబ్బంది అన్పించింది. ఎందుకో సావిత్రి మొలక నవ్వు మనసుకు వచ్చింది..

తొలి, ఉపన్యాసకుని కంఠం ఖంగు ఖంగు మంటూంది.

"కాబట్టి యువశ్రోతల్లారా! మతాలు ఏం చెప్పాయంటే మంచినే చెప్పాయి. అది స్వీకరించండి. మతాల కోసం మారణహోమాలకు దిగరాదు. మతమంటే నీరకతం, నాశనమవటం కాదు." అలా చెబ్తూ అతను కాసేపటికి ముగించగానే చప్పట్లు మోగాయి.

తన వంతు రాగానే ప్రకాశమూర్తి గొంతును సవరించుకొంటూ కొన్ని క్షణాలు మౌనంగా ఉండి, పిమ్మట చెప్పటం మొదలు పెట్టాడు.

"మతం వ్యక్తిగతమైంది. దీన్ని రాజకీయం చేస్తే ఎలా! మతం రాజకీయ యుద్ధానికి ఆయుధమైపోయింది. మనిషిలోని హింసా ప్రవృత్తి నివృత్తికి సాధనమైపోయింది. మతం నిండా మూఢులౌతున్నారు. అందుకే మతంకున్న అర్థం గ్రహించలేక పోతున్నారు. మతమంటే యథార్థ స్వరూపాన్ని తెల్సుకొనే మార్గం దాన్ని తెల్సుకోవడానికి చేసే అథ్యాత్మిక అన్వేషణలో నీకు దొరికిన నీ ప్రయాణ మార్గం మతం."

సాగిపోయిందలా ప్రకాశమూర్తి ఉపన్యాసం. తండ్రిని సంతృప్తిగా చూసింది నిర్మల. ప్రకాశమూర్తిలో మటుకు ఏదో అసంతృప్తి. కారణం సరిగ్గా ఉపన్యాసం ఇవ్వలేదని కాదు మరేదో.

శాంతియాత్ర మొదలైంది.

ముందు పెద్దలూ, వెనక విద్యార్థినీ విద్యార్థులూ నడుస్తూ నినాదాలు వినపింప చేస్తూన్నారు. ఎన్నోరకాల ఊరేగింపులను చూసిన ప్రజల కళ్ళు వారినీ చూస్తూన్నాయి.

నిర్మల రీటా అమీనాల నడుమ ఉంది. విద్యార్థుల్లో ఏదో విద్యుత్తు ప్రవహిస్తున్నట్లుంది. ఈ దేశంలో మతం సమసిపోయేదినం వెంటనే రావాలనుకొంటున్నారు.

* * *

తండ్రీ కూతుళ్ళిద్దరూ బాగా అలసిపోయి ఇల్లు చేరారు. ప్రకాశమూర్తి గంభీరంగా వున్నాడు. నిర్మల వాడిపోయినా, తల్లితో ఉత్సాహంగా శాంతి యాత్ర గురించి చెబుతూనే ఉంది. కాసేపయాక భోజనానికి ముగ్గురూ కూచున్నారు. సావిత్రి ఓళిగ చేసానంది.

"అమ్మా! మేం ఘనకార్యం చేసామనా ఈ స్వీట్" అడిగింది నిర్మల. ప్రకాశమూర్తి కళ్ళు మటుకు విశేషాన్ని తెలిపమంటున్నాయి.

"ఈరోజు హిమశంకర్ పుట్టాడు" ఆమె మొగంలో పల్చటి నవ్వు వికసించినా కళ్ళల్లో చెమ్మ ఊరిపోయింది.

> "ఎందుకీ శాంతియాత్రలూ? సద్భావన యాత్రలూ? మత సహనం పాటించమంటూ చేసే వినాదాలూ? ఇదంతా ఏ ప్రజల కోసం? ఎందుకోసం? అసలు ఈ మతమంటూ ఉంటేనేం? ఊడితేనేం? మతమనేది అథ్యాత్మిక మార్గమనే గొప్పమాట అయినప్పుడు మరి మత సహనం ఎందుకుండటం లేదు? కల్గడం లేదు?"

తండ్రీ కూతుళ్ళిద్దరూ ఒకర్నొకరు చూసుకొన్నారు; విచారం గూడు కట్టుకొంది, తమకి గుర్తులేనందుకు సిగ్గు అన్పించింది.

"తినండి. ఎవరయినా పుట్టాక వెళ్ళిపోవాల్సిందేగా పోయినందుకు కాదు ఈ కన్నీళ్ళు. వాడి మంచితనం జ్ఞాపకం వచ్చినందుకు" అంది సావిత్రి.

* * *

టి.వి. లో వార్తలు చూసాక నిర్మలకి మనసంతా వికలమైపోయింది. మతం కోసం ప్రజలు చేస్తూన్న దారుణ హింసలు చూసి మనుషుల మీదే ఆమెకి రోత కలిగింది.

"ఎందుకీ శాంతియాత్రలూ? సద్భావన యాత్రలూ? మత సహనం పాటించమంటూ చేసే నినాదాలూ? ఇదంతా ఏ ప్రజలకోసం? ఎందుకోసం? అసలు ఈ మతమంటూ ఉంటేనేం? ఊడితేనేం? మతమనేది అథ్యాత్మిక మార్గమనే గొప్పమాట అయినప్పుడు మరి మత సహనం ఎందుకుండటం లేదు? కల్గడంలేదు?" రకరకాల ప్రశ్నలతో నలిగిపోయిన నిర్మల టి.వి ఆఫ్ చేసి హాల్లోంచి మిద్దెపైకి వెళ్ళింది. తండ్రితో రవంత సమయం మాట్లాడ్తూ గడిపితేగాని ఆమెకు ఉపశమనం కలగదు. తండ్రి గదిలోకి పోబోతూ టక్కున ఆగిపోయిందామె.

సావిత్రి సోఫాలో కూచుని భర్త మాటలు వింటూంది, కిటికీ దగ్గర నిల్చుని విషాదంగా నిరామయంగా ఉన్న కంఠంతో మెల్లగా చెప్పకు పోతూన్నాడు.

"ఎప్పుడయినా ఉపన్యాసం ఇస్తే చాల తృప్తిగా సంతోషంగా ఉండేది. కాని ఈ దినం అలాలేదు. విపులంగా ఉపన్యాసం ఇచ్చే వీలు లేదనికాదు ఈ అసంతృప్తి. మరేదో తెలియని అసంతృప్తి మరుగుతూంది. ఈ శాంతియాత్రా, ఉపన్యాసం ఏదో తాత్కాలిక ఉపశమనం. నాలో ఏదోపొరఉంది. అది చిట్లిపోలేదనిపిస్తుంది. కాకుంటే మతం ఏమిటో తెలిసినట్టుగా తేటగా ఉన్నట్టుంటుంది. మరి మతాలపై ప్రేమ, మత సహనం రావడంలేదు! -"

ప్రకాశమూర్తి కిటికీ పక్కన తగిలించిన రామచిలుక కేలండర్‌ను చిన్నగా నవ్వుతూ చూస్తూ "చిలుక పలుకులు పలికితి నాకేమి తెలియు తత్త్వ రహస్యం" అన్నాడు.

నిశ్శబ్దంగా కొన్ని క్షణాలు దొర్లాక సావిత్రి కన్నులు మూసుకొని చెప్పసాగింది.

"విషయం తెలియడంవేరు. తెలిసింది రూఢికల్గటం వేరు. మతం గురించి మీకు తెలుసు. కాని తెలుసు కొన్నదాంట్లో నిశ్చయజ్ఞానం లేనందువల్లేగా ఈ తెరలు. యథార్థ జ్ఞానాన్ని తెల్సుకోవడానికి దిగాలి. సత్యాన్వేషణ చేయాలి. మూలంలోకి వెళితేగాని పొరలు చిట్లిపోవు."

సావిత్రి కళ్ళు తెరిచి భర్తని చూసింది. అవి ఉజ్జ్వలంగా కన్పిస్తున్నాయి. ఆమె తెరల్ని పొరల్ని కాటుతో కాల్చేసే అగ్ని సర్పం మాదిరిగా అతనికి కన్పించసాగింది. అతని కళ్ళు తడి అవుతూంటే, నిర్మల తల్లి చెంతకు వచ్చి నిలబడింది.